



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

సోమవారం 12 మే 2025

పేజీలు - 08


# కరీఫ్ అంచనా కుదింపు!



**3.16 లక్షల ఎకరాల్లో పంటలసాగు**

**ప్రణాళిక సిద్ధం చేసిన జిల్లా వ్యవసాయశాఖ**

**గత ఏడాది కంటే 1.40 లక్షల ఎకరాల కుదింపు**

**అందుబాటులోకి 11,462 క్వింటాళ్ల విత్తనం**

**92 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు**

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

జిల్లా 2025-26 ఖరీఫ్ ప్రణాళిక సిద్ధమైంది. ఈ ఏడాది 3,16,367 ఎకరాల్లో పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఆమేరకు నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తోంది. అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది సాగు లక్ష్యాన్ని 1.40 లక్షల ఎకరాల మేర తగ్గించి నివేదిక తయారు చేశారు. ఆ మేరకు జిల్లా రైతాంగానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల ప్రతిపాదనల నివేదికలను ప్రభుత్వానికి సమర్పించించారు. ప్రధానంగా 76,085 ఎకరాల్లో వరి, 1,252 ఎకరాల్లో జొన్న, 2,689 ఎకరాల్లో సజ్జలు, 2,302 ఎకరాల్లో మొక్క జొన్న, 2,778 ఎకరాల్లో మిల్లెట్స్, ఆయిల్‌సీడ్స్ 14,229 ఎకరాలు, 9,400 ఎకరాల్లో మినుములు, పప్పు ధాన్యాలు 24,433 ఎకరాలు, పత్తి 59,368 ఎకరాలు, 175 ఎకరాల్లో చెరుకు, ..మిగతా 2పేజీలో

**2025-26 ఖరీఫ్ ప్రణాళిక సిద్ధమైంది. ఈ ఏడాది జిల్లాలో 3,16,367 ఎకరాల్లో పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ఆమేరకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలుస్తోంది. అయితే గత ఏడాది 2024-25 ఖరీఫ్ ప్రణాళికతో పోల్చితే ఈ ఏడాది ప్రణాళిక అంచనాను తగ్గించారు. దాదాపు 1.40 లక్షల ఎకరాల మేర కుదించినట్లు అధికారులు చెబుతున్నారు. దీనికి స్పష్టమైన కారణాలు తెలియనప్పటికీ గత ఏడాది నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా అధికారులు ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లు జిల్లా రైతాంగానికి అంతాగా అచ్చిరాలేదు. చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. భారీగా నష్టపోయారు. ప్రభుత్వం కూడా ఆదుకున్నది శూన్యం. ఈ నేపథ్యంలో 2025-26 ఖరీఫ్ అంచనాలను తగ్గించి ప్రణాళికను రూపొందించుకోవడమే ఉత్తమంగా అధికారులు భావిస్తున్నారు.**

# నియంత్రణ ఏదీ..

**అధిక లోడుపై చూసి చూడనట్లుగా వదిలేస్తున్న అధికారులు**

**చిద్రమవుతున్న రోడ్లు**

**ఆర్టీపీపి నుంచి అధిక టన్నజీతో ఫ్లైయాస్ బూడిద వాహనాలు**

**మామూళ్ల మత్తులో అధిక లోడు పై పట్టించుకోని అధికారులు**



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పారిశ్రామిక ప్రాంతంగా గుర్తింపు ఉంది ఈ ప్రాంతం పరిధిలో సిమెంట్ పరిశ్రమలు, నాపరాయి పరిశ్రమ అర్టిపీపీ లు ఉన్నాయి. ఈ పరిశ్రమల నుంచి ముడిసరుకు రవాణా అవుతూ ఉంటుంది. అందులో భాగంగానే ఆర్టిపిపి నుంచి వస్తున్న ఫ్లైయాస్ బూడిద అధిక లోడుతో వాహనాలు పోతూ ఉన్నాయి. దీనివల్ల రోడ్లన్నీ చిద్రమై గుంతలు పడుతున్నాయి. ప్రజాధనంతో వేసిన రోడ్లన్నీ అనతి కాలంలోనే ఈ అధికలోడు వల్ల వస్తున్న వాహనాలతో దెబ్బతింటున్నాయి. ప్రధానంగా ఆర్టిపిపి సమీపంలో ఉన్న ఫ్లైయాస్ బూడిద పాండు నుంచి టిప్పర్లు అధికలోడు తీసుకొని వెళుతూ ఉన్నాయి. కలమల్ల పోలీస్ స్టేషన్ మీదగా అధికలోడుతో పోతున్నా అధికారులు చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ అధిక లోడు వల్ల టిప్పర్లు నుంచి వస్తున్న ఫ్లైయాసు బూడిద రోడ్లపై వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ బూడిద దుమ్ము రూపంలో చిన్న వాహనదారులకు కళ్ళల్లో పడి కంటి సంబంధమైన ..మిగతా 2పేజీలో

# చీనీ ధరలు.. ఢమాల్

**కుదేలు అవుతున్న చీనీ రైతులు**

**అప్పులు మిగులుతాయేమోనని ఆందోళన**

**టన్ను చీనీ రూ. 21,500 పలికిన ధర**

**ఆత్మహత్యలే శరణ్యం అంటున్న చీనీ రైతు**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** చీనీ రైతులు గిట్టుబాటు ధర లేక కుదేల్ అవుతున్నారు. పులివెందుల నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చీనీ పంట సాగులో ఉంది. ఎకరాకు సుమారు లక్ష రూపాయలు పెట్టుబడి అవుతున్న రైతు వాటిని లెక్కచేయకుండా అప్పు చేసి సమయానికి క్రిమిసంహారక మందులు, ఎరువులు వాడి పంటను రైతులు పండిస్తున్నారు. అయితే పంట చేతికి వచ్చే సమయానికి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతన్న ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారు. గత ఏడాదిలో చీని కాయలు ధర టన్ను 50 వేల నుండి 60 వేల వరకు ధర పలికితే, ఈ ఏడాది టన్ను ఫస్ట్ క్వాలిటీ 20వేల నుండి 21వేల వరకు పలుపుతుందని ..మిగతా 2పేజీలో

## ఉపాధి నిధులతో గ్రామాభివృద్ధి..!

**రూ20 లక్షల సీసీ రోడ్డు ప్రారంభం**

**ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల అభివృద్ధి ..మిగతా 2పేజీలో

## జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు

వార్త 4పేజీలో

## రామాపురంలో నరసింహస్వామి జయంతి ఉత్సవాలు

వార్త 8పేజీలో

# నియంత్రణ ఏది...?

(మొదటి పేజీ తరువాయి)

వ్యాధులు, చర్మ సంబంధమైన వ్యాధులు వస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు నిరసనలు ధర్నాలు చేసిన ఫలితం శూన్యం... ఇటీవల కాలంలో చిలంకూరులో అధిక లోడుతో వస్తున్న టిప్పర్లను, ట్యాంకర్లను స్థానికులు నిలుపుదలు చేసి అడ్డుకున్న విషయం కూడా తెలిసిందే. అంతే కాకుండా ఆర్టిపిలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న కృష్ణానగర్ వాసులు కూడా టిప్పర్లు, ట్యాంకర్లు అధిక లోడుతో వస్తున్నాయని దీనివల్ల ఫ్లైయాస్ బూడిద ఇళ్లలో పడి చాలా ఇబ్బందులు పడుతున్నామని అక్కడి ప్రజలు వాహనాలను అడ్డుకున్నారు. ఇంత జరుగుతున్న కూడా ఈ అధిక లోడు నియంత్రణ చేయలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బూడిదను అధికలోడుతో రవాణా చేసే వాహనదారులు కు, అధికారులకు మధ్య సత్సంబంధాలు ఉండటం వలన అధికలోడు నియంత్రణ చేయలేకపోతున్నట్లు విమర్శలు ఉన్నాయి. అధికారులు కూడా మామూలు మత్తులో పడి ప్రజలు బాధలను పట్టించుకోకుండా అధిక లోడు వాహనాలను వదిలేస్తున్నారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. . అధిక లోడును బూడిదను రవాణా చేస్తూ కొందరు కోట్లాది రూపాయలు అర్జిస్తున్నారని, అయితే ప్రజలు ఆ ఫ్లయస్ బూడిద దుమ్ము ధూళి తో అనారోగ్యాలు పాలవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి అధిక లోడును నియంత్రించే ప్రజలను అనారోగ్యల నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# ఖరీఫ్ అంచనా.. కుదింపు!

(మొదటి పేజీ తరువాయి)

14,940 ఎకరాల్లో వేరుశనగ సాగు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. పచ్చిరొట్ట ఎరువులు, వేరుశనగ వంటి సబ్సిడీ విత్తన పంపిణీకి అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. జిల్లాలోని 210 ఆర్‌బీకే సెంటర్ల ద్వారా విత్తనం, ఎరువుల పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధానంగా 11,462 క్వింటాళ్ల విత్తనాలను అందుబాటులో ఉంచడానికి అవసరమైన కసరత్తు చేస్తోంది. 5,144 క్వింటాళ్ల పిల్లిపెసర, జనుము, జీలగ వంటి పచ్చిరొట్ట ఎరువులను, 6,318 క్వింటాళ్ల కె6, నారాయణి, కె1812, విశిష్ట రకాల వేరుశనగ విత్తనాల్ని అందుబాటులో తేనున్నారు. అదేవిధంగా జిల్లాకు 92 వేల మెట్రిక్ టన్నుల ఎరువుల ప్రతిపాదనలు అందజేసింది. వాటిలో 32 వేల టన్నుల యూరియా, 10వేల టన్నుల డిఎపి, 5వేల టన్నుల ఎంఒపి, మరో 5వేల టన్నుల ఎన్ఎస్పీ, 40వేల టన్నుల కాంప్లెక్స్ ఎరువులు కావాలని జిల్లా అధికారులు కోరారు. ప్రతినెలా 4,725 టన్నుల మేర నిల్వ ఉంచడానికి అనువైన జాగ్రత్తలు తీసుకుంది. జిల్లా రైతుల అవసరం మేరకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని అధికారులు నిర్ణయించారు. ఆమేరకు కసరత్తు మొదలు పెట్టారనిచెప్పవచ్చు.

**అంచనా కుదింపుపై ఆందోళన..**

అయితే గతేడాది 4,56,718 ఎకరాల్లో పంటల సాగు ప్రణాళిక రూపకల్పన చేసిన అధికారులు ఈ ఏడాది ఏకంగా 1.40 లక్షల ఎకరాలను తగ్గించడంపై ఆందోళన కనిపిస్తోంది. ఈ ఏడాది 3,16,365 ఎకరాల్లో పంటలు సాగవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మరి ఇంత వ్యత్యాసం ఎందుకు కలిగిందో అర్థం కావటం లేదు. గత ఏడాది నెలకొన్న వర్షాభావ పరిస్థితులను అంచనా వేసుకుని అధికారులు ప్రణాళికలు రూపొందించారనే సందేహం కలు గుతోంది. 2024 ఖరీఫ్ జిల్లా రైతాంగానికి ఏమాత్రం కలిసి రాలేదు. చేదు జ్ఞాపకాలని మిగిల్చింది. అనుకున్న లక్ష్యాల మేరకు కూడా పంటలు సాగు చేయలేని పరిస్థితి. సాగయిన పంటలు కూడా కళ్ళముందే ఎండుతున్న కాపాడుకోలేక నిస్సహాయ స్థితిలో పొలాల నుంచి పంటలను తొలగించాల్సిన దౌర్భాగ్యం నెలకొంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం జూన్ మాసంలో వర్షాలు మురిపించాయి. దీంతో ఎన్నో ఆశలతో జిల్లా రైతులు పంటలు సాగు చేశారు. కానీ



తరువాత పరిస్థితులు మారిపోయాయి. వరుణుడు ముఖం చాటేశాడు. జులై, ఆగస్ట్, సెప్టెం బర్ మాసాల్లో చినుకు జాడే లేదు. 14 శాతం లోటు వర్షపాతం నమోదైంది. దీంతో జిల్లాలో సాగైనా కొద్దిమేర పంటలు ఎండిపోయాయి. మినుము, వేరుశనగ వంటి పంటలు పూర్తిగా తుడిచిపెట్టుక పోయాయి. పంటలను కాపాడు కోలేక రైతులు ఎండిన పంటను పొలాల నుంచి తొలగించారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా జిల్లాలో పంటల సాగు ఆశించిన మేర సాగలేదు. గత ఖరీఫ్ సీజన్ లో 75,163 హెక్టార్లలో సాధారణ సాగు కావాల్సి ఉండగా.. కేవలం 59,580 హెక్టార్లలో సాగైంది. 15,608 హెక్టార్లలో పంటలు సాగేకాలే దు. కనీసం రబీ సీజన్ అయినా అనుకూలిస్తుందని ఆశలు పెంచుకున్న రైతులకు నిరాశ మిగిలింది.



# చీనీ ధరలు ఢమాల్

(మొదటి పేజీ తరువాయి)



రైతన్నలు అంటున్నారు. రెండు క్వాలిటీ అయితే 12000, 15000 కన్నా ఎక్కువ పలకలేదని వారు అంటున్నారు. దళారులు తోటల దగ్గర చీని కాయలు కొంటె పది టన్నులకు రెండున్నర టన్ను సూటు అడుగుతున్నారని రైతన్నలు అంటున్నారు. అదే పులివెందులకు మార్కెట్కు తీసుకువస్తే కాయలు సరిగా లేవని వారికి ఇష్టమొచ్చిన రేటు పాట పెట్టి ఛీ నీ కాయల రేటు పాట పాడుతున్నారని రైతన్నలంటున్నారు. మార్కెట్కు తీసుకొస్తే షూట్ లేకోకుండా తీసుకుంటున్నారే కానీ దళారులు రేటు ఎక్కువ పెట్టడం లేదని వారంటున్నారు. కనీసం టన్ను 50 వేలు పోతినే అంతో ఇంతో రైతుకు మిగులుతుందే తప్ప రూ.15, 20 వేలు పోతే రైతులకు అప్పులు తప్ప మిగిలేది ఏమీ లేదని చీని రైతులు వాపోతున్నారు. ఈ విధంగా రేటు పలికితే పెట్టిన పెట్టుబడులు రాకపోవడం దేవుడెరుగు కానీ ఇంకా అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. చీని రేటు పతనం కావడంతో రైతులు ఆత్మహత్యల శరణ్యమని చీని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

# గత స్మృతులను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : సి కే దీన్నే మండలం మామి ళ్ళపల్లి లోని "సెవెంత్ డే అడ్వం టిస్ట్ స్కూల్ లో ఆదివారం 2001 వ సంవత్సరపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం చాలా సంతోషం గా జరుపుకు న్నారు.స్కూల్, హాస్టల్ ప్రాంత మంతా కలియ తిరుగుతూ తాము ఆడుకున్న అటస్థలములో చిన్న పిల్లలుగా మారి ఆటలా డుకుంటూ, చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఎంతో సంతోషంగా గడిపారు.అంతే కాక తమకు చదువు చెప్పిన టీచర్స్ "కేతి సుజాత, ఏం. సుభాషిణి ని సన్మానించారు.ఈ కార్యక్రమం లో స్కూల్ అధికారులు, ఏం. శాంసన్, ప్రెసిడెంట్, జి. ఎలీషా, సెక్రెటరీ, కే. రాంబాబు, ట్రెసరర్, కే. ప్రకాష్, జాన్, డైరెక్టర్ లు పాల్గొన్నారు



# ఉపాధి నిధులతో గ్రామాభివృద్ధి..!

(మొదటి పేజీ తరువాయి)

చెందుతాయని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం 20 లక్షల రూపాయలతో చేపట్టి పూర్తయిన సందర్భంగా ఆ రోడ్లను ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 2,61,30,000 రూపాయలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఇడమడకగ్రామంలో సిమెంట్ రోడ్ల20 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు పూర్తి చేశారని తెలిపారు. దువ్వూరు మండలాన్ని ఆదర్శ మండలంగా చేస్తానని ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ తెలిపారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, స్థానిక సర్పంచ్ సి. నరసమ్మ, టిడిపి నాయకులు మిల్లు శ్రీనివాసులు యాదవ్, మాజీ కౌన్సిలర్ తాటి శ్రీనివాసులు యాదవ్, పాపినేని రాంబాబు, కారపురెడ్డి సంజీవరెడ్డి, ముద్దం వెంకటేశ్వర్లు, వెంకటరమణ, రమేష్ యాదవ్, గోపీనాథ్, పంచాయితీ రాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఈవోపిఆర్ డి హరికృష్ణ యాదవ్, పంచాయతీ కార్యదర్శి మహేంద్ర రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చంద్రకళ, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృషభరాజము జ్ఞాపకార్థం న్యూ కేటగిరి బండలాగుడు పోటీలు

## పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** పొట్టిపాడు రోడ్‌లో ఆదివారం నిర్వహించిన న్యూ కేటగిరి వృషభరాజముల బండలాగుడు పోటీలను ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి ప్రారంభించారు చిన్న శెట్టి పల్లె గ్రామానికి చెందిన బాలమ్మ గారి పొట్టు లక్ష్మి రెడ్డికి చెందిన ఉయ్యాలవాడ వృషభరాజము గత 2011లో అనారోగ్యంతో మృతి చెందింది ఈ వృషభరాజము ఎన్నో బండలాగుడు పోటీలలోవిజయ దంకా మోగించి పేరు ప్రఖ్యాతులు సంపాదించింది లక్ష్మిరెడ్డి వృషభరాజమును ఆయన పొలంలోనే సమాధి చేశారు ఆ వృషభరాజము జ్ఞాపకార్థంగా న్యూ కేటగిరి బండలాగు పోటీలను నిర్వహించారు ఈ పోటీల్లో ఎనిమిది జతల వృషభరాజములు పాల్గొన్నాయి ప్రథమ బహుమతి 50 వేలు బాలమ్మ గారి పొట్టు లక్ష్మిరెడ్డి అందజేయగా మిగతా బహుమతులు దాతలు అందజేశారు వరుసగా 40 వేలు 30 వేలు 25 వేలు 18 వేలు 13 వేలు9 వేలు6 వేలు బహుమతులు అందించారు ఈ పోటీల్లో గుంటూరు వృషభరాజములు ప్రథమ స్థానంలో నిలువగా రెండవ స్థానంలో కడప జిల్లా వృషభరాజములు నిలిచాయి ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య కొత్తపల్లె సర్పంచ్ కొని రెడ్డి శివ చంద్ర రెడ్డి సినీ హబ్ రాజేశ్వర రెడ్డి కౌన్సిలర్



మురళీధర్ రెడ్డి కె.ఎం.ఆర్ సుబ్బారావు వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జలకాలాటలలో.. ఏమి హాయిలే ఇలా

## ఎండ వేడి నుండి ఉపశమనం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ ఎండ వేడి నుండి ఉపశమనం పొందేందుకు పిల్లలు, పెద్దలు, ముసలి వారు సైతం కాలవలో ఈదుతూ ఎండ వేడి నుండి ఉపశమనం పొందుతున్నారు. వేసవికాలం పాఠశాలలు, కాలేజీలు, సెలవులు రావడంతో పిల్లలు కాలవ నీటిలో కేరింతలు కొడుతున్నారు. మరి కొంతమంది పెద్దలు వారి పిల్లలకు ఈత నేర్పించేదుకు మునగ బెండులు, వాటర్ క్యాన్లు, ట్యూబులు, ఉపయోగిస్తూ పిల్లలకు ఈత నేర్పిస్తున్నారు. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలలో బావులలో ఎక్కడ చూసినా కూడా నీరు ఉండేవి కాలక్రమేనా వర్షాలు పడకపోవడంతో ఆ బావులు కనుమరుగు అయిపోయాయి. ఎందుకంటే రైతులు తోటలలో అడ్డంగా ఉన్నాయని నీరులేని బావులను పూడ్చివేశారు. బావులు లేక బోర్లతో నీళ్లు తిప్పే పరిస్థితి రావడంతో, పిల్లలకు పెద్దలకు కాలువలో పారే నీళ్లు ఈత కొలనులయ్యాయి.

# మైనార్టీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి

## ఎంపీడీవో రమణారెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2025-2026 ఆర్థిక సంవత్సరానికి మండలంలోని మైనారిటీస్ లబ్ధిదారులకు (ముస్లింలు, భౌద్ధులు, జైనులు, సిక్కులు మరియు పార్సీకులు) రాయితీ రుణాలకు ఈనెల 25వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని పోరుమామిళ్ల ఎంపీ డీవో ఆర్ రమణారెడ్డి తెలిపారు. రుణాలు నాలుగు స్లాబ్ లో ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి స్లాబ్ క్రింద కిరాణా షాప్, పాన్ షాప్, చికెన్ మటన్ షాప్, ఫ్రూట్స్ స్టాల్స్, కూరగాయలు అమ్మకం, ఎలక్ట్రికల్ రిపేర్స్, సైకిల్ షాప్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొను టకు రూ.1.00 లక్ష వరకుబీ రెండవ స్లాబ్ క్రింద ఎసి. ఫ్రిడ్జ్ రిపైర్స్ వర్క్స్, ఆటోమొబైల్ స్పేర్స్ యూనిట్స్, బ్యాటరీ సర్వీసింగ్ సేల్స్, సెల్ ఫోన్ రిపైర్స్ సేల్స్, ఫుట్ వేర్ షాప్స్ అవసరమైన మౌలిక సదుపాయాలు వర్కింగ్ క్యాపిటల్, ఫ్యాషన్ డిజైన్, బ్యూటీ పార్లర్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ.3.00 లక్షలు వరకుబీ మూడవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, రవాణ రంగం ఫాబ్రికేషన్ యూనిట్లు ఏర్పాటు చేసుకొనుటకు రూ.5.00 లక్షల వరకు నాలుగవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, జనరిక్ మెడికల్ దుకా ణాలు ఫిట్ నెస్ సెంటర్లు ఏర్పాటు రూ.8.00 లక్షల వరకు ఋణ సదుపాయం కల్పించుటకు ఆన్‌లైన్ ద్వారా అర్హులైన మైనారిటి అభ్యర్ధులు దరఖాస్తు చేసుకోవా లన్నారు.

**అర్హతలు :** 1.మైనారిటీస్ వర్గాలకు (ముస్లింలు, భౌద్ధులు, జైనులు, సిక్కులు పార్శికులు) చెందిన వారై ఉండాలి. 2. అభ్యర్థి వయస్సు 21-55 సంవత్సరముల లోపు ఉండాలి. 3. అభ్యర్థి వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలకు రూ.1,50,000 పట్టణ ప్రాంతాలకు రూ.2,00,000/- లలోపు ఉండాలి. 4. తెల్లరేషన్ కార్డు (కుటుంబములో ఒకరికి మాత్రమే), ఆధార్ కార్డు తప్పనిసరి. 5. మొత్తం లక్ష్యంలో 33.3% మహిళలకు కేటాయించబడింది.6. అభ్యర్థి పాస్ పోర్ట్ సైజు ఫోటో ఒకటి 7. రవాణ పథకము క్రింద దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా జతపరచవలెను. మండలంలో ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 25తేదీ లోపు దర ఖాస్తు చేసుకుని, సంబంధిత సర్టిఫికెట్లు జతపరచి సంబంధిత మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు ఎంపీడీవో ఆఫీస్‌లో సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

# కోనగవేశ్వర స్వామి దివ్యక్షేత్రంలో పౌర్ణమి వేడుకలకు ఆహ్వానం



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ పులివెందుల మండలం ఈ.కొత్త పల్లి గ్రామ పంచాయతీ మెట్నూతలపల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ కోనగవేశ్వర స్వామి దివ్యక్షేత్రం నందు దాతలు మరియు భక్తుల సహకారం తో సంవత్సరం పాటు పౌర్ణమి పూజలు చేయు సంకల్పములో భాగంగా 2022 మే నెల నుంచి పౌర్ణమి పూజలు ప్రారంభించి 2025 ఏప్రిల్ నెల వరకు అనగా 36 నెలల పాటు పౌర్ణమి పూజలు దిగ్విజయముగా పూర్తిచేసుకొని 12-5-2025 సోమవారం శివభక్తుల ప్రోత్సాహంతో 37వ నెల పౌర్ణమి పూజలు సాయంత్రం 5గం "నుంచి గణపతి పూజ, ఏకవార పంచామృత రుద్రాభిషేకము పూజ కార్యక్రమములు జరుగును. ప్రతిఒక్కరు ఈ పూజ కార్యక్రమము లో పాల్గొని స్వామివారి ఆశీస్సులతో మీ ఇంటిల్లిపాది అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా వుండాలని కోరుతున్నామని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు. రాత్రి 7గంటల నుంచి అన్నదాన కార్యక్రమం కలదు. పౌర్ణమి రోజు అన్నదానంకు 7,500 రూపాయలు విరాళము నొసగు దాతలు 8309041460 (ఫోన్ పే 9440425422)కు సంప్రదించగలరు.


# పుట్లంపల్లి అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం తగదు

## ప్రజా చైతన్య యాత్రలో సీపీఎం కడప నగర కార్యదర్శి రామమోహన్



కడప సిటీ మేజర్ న్యూస్ కడప నగరం 15వ డివిజన్ పరిధిలో ఉన్న పుట్లంపల్లె అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం తగదని సిపిఎం కడప నగర కార్యదర్శి రామమోహన్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం నాడు కడప నగరం 15వ డివిజన్ పరిధిలో ఉన్న పుట్లంపల్లె ప్రాంతంలో సిపిఎం నేతలు పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ పుట్లంపల్లె పంచాయతీ కార్పొరేషన్ లో విలీనం అయితే బాగా అభివృద్ధి జరుగుతుందని ఆ ప్రాంత ప్రజలు భావించారన్నారు. సంవత్సరాలు గడిచినా పన్నుల భారం పెరిగింది తప్ప ఏమాత్రం అభివృద్ధి ఛాయలు కనపడటం లేదన్నారు. కొత్త సౌకర్యాలు, అభివృద్ధి జరగక పోగా ఉన్న ప్రభుత్వ పాఠశాలను, గ్రామ సచివాలయాన్ని మూసివేశారని ఆయన విమర్శించారు. కనీసం అంగన్వాడీ కేంద్రం కూడా లేదన్నారు. ఈ ప్రాంతంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడం వల్ల నీళ్లన్నీ రోడ్ల మీదనే మురుగు ప్రవహిస్తోందని, దీని కారణంగా ఆ ప్రాంత ప్రజలు అనేక రకాల జబ్బులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. నగర పరిధిలో ఉన్నప్పటికీ పుట్లంపల్లెకు మూడు ప్రధాన రహదారులు ఉన్నప్పటికీ ఒక్క రహదారి కూడా బాగాలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నచౌక్ నుంచి పుట్లంపల్లికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని, దీన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. దీని కారణంగా ఆటోలు కూడా ఆ ప్రాంతానికి రావడానికి జంకుతున్నారని ఆయన అన్నారు. రహదారి అభివృద్ధి కోసం తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పుట్లంపల్లి పక్కనే ఉన్న చెరువులోకి పశువులు నీటికోసం వెళ్లేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలను పరిష్కారం చేస్తామని అనేకసార్లు ప్రజా ప్రతినిధులు ఇచ్చిన హామీ ఎలాంటి అమలుకు నోచుకోకుండా ఉందని ఆయన విమర్శించారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్ వైపు నుంచి పుట్లంపల్లికి వెళ్లే రహదారిని చెరువు కట్టమీద అభివృద్ధి చేసి తారు రోడ్డు వేయాలని, అందుకు అవసరమైన నిధులను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. పన్నులు కడుతున్న స్థాయిలో పుట్లంపల్లిలో అభివృద్ధి కనిపించడం లేదని ఆయన విమర్శించారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కారం చేయడానికి అధికార యంత్రం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజానీకాన్ని కలుపుకొని పోరాటం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బి దస్తగిరి రెడ్డి, పార్టీ నగర కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, కుమారస్వామి రెడ్డి, గోవిందు, నరసింహా ప్రవీణ్ కుమార్, ఓబుల్ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా డిఎస్సి అభ్యర్థులకు శుభవార్త



పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, సంచాలకులు విజయవాడ వారి ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ బి.సి స్టడీ సర్కిల్, కడప నందు మెగా డి.యస్.సి పరీక్షల కొరకు ఆన్ లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇవ్వబడునని తెలియజేసియున్నారు. టెట్ (టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్)పరీక్షల్లో అర్హత సాధించిన వారికి కడప జిల్లా వాసులకు మాత్రమే బి.సి మరియు ఈడబ్ల్యూఎస్,యస్.సి యస్.టి కేటగిరీలకు చెందిన అభ్యర్థుల నుండి మెగా డి.యస్.సి పరీక్షల కొరకు మే 10 వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నాము. వేగంగా అప్లై చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. మెగా డి.యస్.సి. ఆన్ లైన్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేయు వారు టెట్ (టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్) పరీక్షల్లో అర్హత సాధించిన మార్కుల పత్రము, నేటివిటీ పత్రము, కుల ధృవీకరణ పత్రము,ఆధార్ కార్డు మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి ఆంధ్రప్రదేశ్ బి.సి స్టడీ సర్కిల్ ఓల్డ్ రిమ్స్ గల బి.సి భవన్ రెండవ అంతస్తు. కడప కార్యాలయము నందు మీ దరఖాస్తులు అందజేయవలెను. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయములో గాని. ఫోన్ నెం.9849919221, 9966418572 నందు ద్వార సంప్రదించగలరు వై.యస్.ఆర్ కడప జిల్లా ఆంధ్రప్రదేశ్ బి.సి స్టడీ సర్కిల్ సంచాలకులు డా. రాజ్యలక్ష్మి, తొండూరు బీసీ హాస్టల్ హెచ్డబ్ల్యూఓ ఫరూక్ ప్రకటన ద్వారా తెలియజేశారు

# శ్రీ లక్ష్మి నృసింహ జన్మ నక్షత్ర స్వాతి ప్రత్యేక పూజలు



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో పెనికెల పాడు రోడ్డులో వెలసిన శ్రీ జ్వాల నరసింహస్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున ఆలయం కమిటీ సభ్యులు ఆలయం నిర్వాహకులు లెక్కల పుల్లారెడ్డి ఆధ్వర్యంలో మేళవాయిద్యము నుండి స్వామి వారికి అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమంలో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాలు తీర్థాలు స్వీకరించారు అనంతరం గ్రామపెద్దలు దాతలు సహకారంతో అన్నదాన ప్రసాదాలు ప్రజలకు అందజేశారు. రాత్రికి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని భక్తులు, ఆలయ కమిటీ తెలిపారు.


# దేవుని కడపలో రమణీయంగా సాగుతున్న తెప్పోత్సవాలు



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: వైఎస్సార్ కడపజిల్లా దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రారంభమైన తెప్పోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో రెండవ రోజు ఆలయ ఆవరణలో ప్రత్యేక స్నానపీఠంపై వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను కొలువుతీర్చి తులసి, పుష్పమాలలతో అలంకరించి పాలు, తేనె, కొబ్బరి నీరు పసుపు, గంధం, సుగంధం, పరిమళంతో సహస్ర ధారా భిషేకం చేశారు. అనంతరం ధూప దీప నివేదన, కర్పూర హారతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం సాయంత్రం ప్రత్యేక తిరుచ్చిపై వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను కొలువుదీర్చి బంగారు ఆభరణాలు పుష్పమాలలతో అలంక రించి మంగళ వాయిద్యాల నడుమ ఆలయం నుండి పుష్కరిణి వరకు ఉరేగిం పుగా తీసుకొచ్చారు. పుష్కరిణిలో తెప్పపై శ్రీకృష్ణుడు, గోదాదేవిని కొలువుదీర్చి బంగారు అభరణాలు, పుష్ప మాలలతో అలంకరించి వేద పారా యణం, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి పుష్కరిణిలో మూడు చుట్లు విహరించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి సంగీత కచేరి, హరికథాగానం, కోలాటాలు భక్తులను విశేషంగా అలరించాయి.కాగా, పుష్కరిణిలో ఆదివారం నాడు 11న ఐదు చుట్లు, మే 12 ఏడు చుట్లు విహరిస్తూ స్వామివారు భక్తులను కటాక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిటిడి అధికారులు, ఆలయ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం..!

### మల్లికార్జున్ రెడ్డి కుటుంబానికి రూ 5 లక్షల చెక్కు పంపిణీ
### ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



దువ్వూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తారని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో గత నెలలో టిడిపి కార్యకర్త తుమ్మల చిన్న మల్లికార్జున రెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించారు. మృతి చెందిన మల్లికార్జునరెడ్డి టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకున్నందున అతనికి 5 లక్షల రూపాయలు సౌకర్యం కలడంతో ఐదు లక్షల రూపాయలు చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఎప్పటికీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటుందని చంద్రబాబు నాయుడు కార్యకర్తల వెంటే ఉంటారని పేర్కొన్నారు. ఐదు లక్షల చెక్కు అందజేసినందుకు మల్లికార్జున్ రెడ్డి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, టిడిపి నాయకులు తుమ్మల కృష్ణారెడ్డి, మిల్లు శ్రీనివాసులు యాదవ్, పి ప్రతాప్ నాయుడు, పాపినేని రాంబాబు,గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, కారపురెడ్డి సంజీవరెడ్డి, బోరెడ్డి వెంకటరెడ్డి ( చిన్న) పోలిమేర అమర్నాథ్ రెడ్డి, అందే శ్రీనివాసులు, తాహర్ హుస్సేన్, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు

### ఏకకాలంలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో ప్రత్యేక తనిఖీలు
### ప్రజల భద్రతే లక్ష్యంగా ముమ్మరంగా తనిఖీలు



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాల్లో ఆదివారం సాయంత్రం ముందస్తు జాగ్రత్తల పరంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పర్యవేక్షణలో ఆదివారం జిల్లా వ్యాప్తంగా రైల్వే స్టేషన్‌లు, బస్టాండ్‌లు తదితర ప్రదేశాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలలో, చెక్ పోస్టులలో ఆయా పోలీసులతో పాటు, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ప్రత్యేక పోలీసు బృందాలచే తనిఖీలు చేపట్టారు. జిల్లా అంతటా ఏక కాలంలో తనిఖీలు కొనసాగించారు. అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో పోలీసు అధికారులు, సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ముందస్తు జాగ్రత్తలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు గాని , అనుమానాస్పద వస్తువులు గాని, కొత్తగా ఎవరైనా వ్యక్తులు తారసపడితే వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.



# నేడు సుంకేసులలో మొలకల పూర్ణిమ తిరుణాల



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఖాజీపేట మండల పరిధిలోని కె . సుంకేసుల గ్రామంనందు సోమవారం నాడు వైశాఖ మాస శుద్ధ పౌర్ణమి సందర్భముగా మొలకల పూర్ణిమ తిరుణాల మహోత్సవమును శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణమునందు వైభవోపేతముగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుంచి అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయము నందు వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ఉదయం ఏడు గంటలకి రెండు ఎద్దుల బండ్లకు పరుగుపందెం నిర్వహిస్తామని ఇందులో గెలుపొందిన వృషభరాజములకు మొదటి బహుమతిగా 10016 రూపాయలు , రెండవ బహుమతిగా 6500 రూపాయలు, మూడవ బహుమతిగా 6000 రూపాయలు, నాలుగో బహుమతిగా 5016 రూపాయలు ప్రధానం చేయనున్నట్లు , అలాగే వృషభరాజములకు బండలాగుడు పోటీలను ఏర్పాటు చేసినట్లు 20 గజములకు మించి ఎక్కువ దూరం బండలాగిన వృషభరాజములకు మొదటి బహుమతిగా 40,000 రూపాయలు, రెండవ బహుమతిగా 30 వేల రూపాయలు, మూడవ బహుమతిగా 15 వేల రూపాయలు , నాలుగవ బహుమతిగా 10 వేల రూపాయలు, ఐదవ బహుమతిగా 8 వేల రూపాయలు, ఆరో బహుమతిగా 6000 , ఏడవ బహుమతిగా 5016 రూపాయలు, ఎనిమిదవ బహుమతిగా 4వేల రూపాయలు, తొమ్మిదవ బహుమతిగా 3 వేల రూపాయలు బహూకరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి, సుధామణి ఖాజీపేట ఉపసర్పంచ్ గార్లచే అల్పాహార విందు, మధ్యాహ్నం సుంకేసుల గ్రామప్రజల, భక్తమిత్రాదుల సహాయసహకారాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ వారు తెలిపారు.

# హనుమత్ వాహనంపై చెన్నకేశవ స్వామి

### అలరించిన నాదస్వర కచేరి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి ఆదివారం నాలుగవ రోజు ఉదయం పల్లకి సేవ సాయంత్రం హనుమత్ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు రాత్రి హనుమత్ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ మాడవీధుల్లో గ్రామోత్సవం జరిగింది ఆలయం వద్ద స్వామివారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు అనంతరం దేవస్థానం పరివారం వెంట రాగ మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ భక్తులు స్వామి వారిని వాహనాన్ని లాగుతూ పెద్ద ఎత్తున గ్రామోత్సవంలో పాల్గొన్నారు. హనుమంతోత్సం శాశ్వత ఉభయదారులు మైదుకూరు మండలం భీమలింగాయ పల్లె గ్రామానికి చెందిన అన్నలూరి సంజీవయ్య,కృష్ణయ్య, రామాంజనేయులు(నాదస్వర విద్వాన్ రేడియో ఆర్టిస్ట్)లు పాల్గొన్నారు ధ్యాన మందిరంలో నాదస్వర కచేరి భక్తులను ఎంతగానో అలరించింది సన్నాయి మేళాలతో స్వామి వారి కీర్తనలు ఆలపించారు ఈ హనుమంతోత్సవంలో బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ ఈవో కె.వి.రమణ, ఆలయ మాజీ చైర్మన్ సుంకు గారి రామసుబ్బారెడ్డి, గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, నరసింహారెడ్డి అర్చకులు పాల్గొన్నారు.

# వైభవంగా నృసింహ జయంతి

### గ్రామోత్సవంలో స్వామివారు
### అలరించిన కోలాట ప్రదర్శన



వల్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వల్లూరులో లక్ష్మీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి గ్రామంలోని పడమట వీధిలో వెలిసి ఉన్న శ్రీ నరసింహ స్వామి ఆలయం (పిచ్చమ్మ సత్రం) వద్ద స్వామివారికి అభిషేకాలు పూజలు ఘనంగా నిర్వహించారు, స్వామివారి పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని దర్శించుకున్నారు, ఆలయ నిర్వహకులు ముదిగోటి వెంకటసుబ్బయ్య, చిన్న వెంకటసుబ్బయ్య, అంబటి నరసింహులు శెట్టి ఆధ్వర్యంలో సాయంత్రం లక్ష్మీ నరసింహ స్వామి గ్రామోత్సవం కన్నుల పండుగగా సాగింది, స్వామి వారి గ్రామోత్సవం ముందు కోలాట ప్రదర్శన ఎంతో వేడుకగా జరిగింది, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు, ఇక్కడికి వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముదిగొటీ మల్లికార్జున, విశ్వనాధ్ రెడ్డి , ముదిగొటీ మహేష్, పవన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల కలయిక ... ఆత్మీయ సమ్మేళనం...



తొండూరు మేజర్ న్యూస్ తొండూరు ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో పదవతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఉపాధ్యాయులు జి. క్రిష్ణారెడ్డి అధ్యక్షతన ఆనందంగా జరుపుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకుని సంబరపడ్డారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఆనాటి రోజులను గుర్తుకు తెచ్చుకుంటూ నవ్వుల సంద్రంలో మునిగి తేలారు. పెద్దలంతా పిల్లలుగా మారి సందడి చేయడం గురువులను కూడా సంతోష పెట్టినారు. మధ్యాహ్నం విందు భోజనం ఆరగించి ఆటపాటల్లో మునిగి తేలారు. చివరగా నాటి ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకున్నారు. ఈ కార్య క్రమంలో 60 మందికి పైగా విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, నాటి గురువులు శ్రీరామిరెడ్డి, టి సి గంగిరెడ్డి, వెంకట సుబ్బయ్య, విజయ ప్రసాద్, నాగిరెడ్డి, ఉపాధ్యాయులు జి. క్రిష్ణారెడ్డి, రమణ పాల్గొన్నారు.

# మృతి చెందిన మాజీ సైనికునికి నివాళి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక వసంత పేటకు చెందిన మాజీ సైనికుడు యమ్ వెంకట కొండయ్య(83) మృతి చెందడంతో ఆదివారం ఆయన పార్థివ దేహానికి డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ తరపున పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు చట్టప్రకారం రావాల్సిన ఆర్థిక, సామాజిక మరియు వ్యక్తిగత అన్ని ప్రయోజనాలను అందించడం జరుగుతుందని డివిజన్ మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు నేట్ల బాల వీరారెడ్డి తెలిపారు. ఆయన కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన అసోసియేషన్ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వారని, ఆయన భారతీయ వాయు సేనలో 38 సంవత్సరాలు సేవలందించి ఎండబ్ల్యూఓ గా 2000 సంవత్సరములో పదవీ విరమణ చేశారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మన మాజీ సైనికులు సిద్దన్న, చంద్రశేఖర రెడ్డి, దస్తగిరి, మోహన్, హుసేన్, మాజీ సైనికులు పాల్గొన్నారు.

# పందిళ్లపల్లె ఫీల్డ్ అసిస్టెంట్ గుండెపోటుతో మృతి



కమలాపురం మేజర్ న్యూస్ : కమలాపురం మండల పరిధిలో పందిళ్ళ పల్లె గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పి. శ్రీనివాసులు (56)ఆదివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు ఆదివారం గుండెపోటు రావటం తో ఆయన కుటుంబ సభ్యులు హుటాహుటిన కమలాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వైద్యులు పరిశీలించి అప్పటికే మరణించారు అని ధ్రువీకరించారు దీంతో పందిళ్ళపల్లి గ్రామం లో విషాదఛాయలు అలుముకున్నాయి ఉపాధి ఫిల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తూ గ్రామంలో అందరి నీ కలుపుకొని తిరుగుతూ శ్రీనివాసులు మృతి చెందాడన్న నమ్మలేకపోతున్నామని గ్రామస్తులు లతోపాటు ఆయనకు సన్నితంగా ఉన్న ఫిల్ అసిస్టెంట్లు తెలిపారు. ఇతనికి భార్య లక్ష్మీనరసమ్మ ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.

# వేతనాలు అందక ఇక్కట్లు పడుతున్న ఉపాధి హామీ సిబ్బంది

## మూడు నెలలుగా ఉపాధి హామీ సిబ్బందికి అందని వేతనాలు

## కూలీలకు మూడు నెలల వేతనాలు మంజూరు కాలేదు



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు , కూలీలకు మూడు నెలల నుంచి వేతనాలందక ఇక్కట్లు పడుతున్నారు. ఎర్రగుంట్ల మండల పరిధిలో 17 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ 17 గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పథకం కింద 12 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనులు చేస్తున్నారు, సుమారు 3500 మంది పైగా కూలీలు ఉపాధి హామీలో పని చేస్తూ ఉన్నారు. వీరందరికీ గత ఫిబ్రవరి నెల నుంచి ఏప్రిల్ నెల వరకు వేతనాలు అందలేదు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఏపీఓలో కూడా వేతనాలు అందలేదని తెలుస్తోంది. ప్రస్తుతం ఎర్రగుంట్ల మండలంలో కాలువలు, ఫారెన్ ఫండ్స్ డిఓపిలు, క్యాటిల్ ఫండ్స్ తదితర పనులు జరుగుతున్నాయి. ఎండలో తీవ్రత అధికంగా ఉన్న ఉపాధి కూలీలు మాత్రం పనులకు వెళ్తూ ఉన్నారు. అయినా ఇంతవరకు వారికి అందాల్సిన కూలీ వేతనాలు అందకపోవడముతో కుటుంబాలు రోడ్డును పడే పరిస్థితి ఉందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వారికి వేతనాలు వెంటనే మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

# నేడు సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్

ప్రజా సమస్యల పరి ష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యెగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు. కాగా, ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్క రించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పిం చుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

# వీర మరణం పొందిన జవాన్ కు నివాళులు అర్పించిన గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్



వేంపల్లె, మేజర్ న్యూస్: ఆపరే షన్ సింధూర్ విజయవంతం కోసం పాకి స్తాన్ ఉగ్ర స్థావరాలపై దాడి చేసిన యుద్ధం లో సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలం, కల్లి తాండ గ్రామంలో అగ్ని వీర్ జవాన్ మురళి నాయక్ వీర మరణం పొందారని వేంపల్లెకు చెందిన గిరిజన కార్పొ రేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ కొని యాడారు. ఆదివారం ఆయన కల్లి తాండ కు వెళ్లి వీర మరణం పొందిన జవాన్‌కు ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం మరణించిన జవాన్ కకుటుంబానికి ఎళ్లవేళలా అండగా ఉంటుందని చెప్పారు. వారి కుటుం బానికి తక్షణ సాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి 50 లక్షల రూపాయలు, 5 ఎకరాలు భూమి, 300 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన వ్యక్తిగత సాయంగా 25 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. వారి కుటుంబానికి ఎటువంటి సహాయం అయినా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని గిరిజన కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ తెలిపారు.

# 2003 ఉపాధ్యాయులకు పాత పింఛను అమలు చేయాలి : 'ఒంటేరు'



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా 2003 డీఎస్సీ ఉపాధ్యాయులందరికీ కేంద్ర ప్రభుత్వం జారీ చేసినటువంటి మెమో 57 ప్రకారం పాతపింఛను పథకాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో కడప జిల్లాకు చెందిన 2003 డిఎస్సీ ఉపాధ్యాయులు పాత పింఛను పథకం అమలు కావడం లేదనే సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఒంటేరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 నాటికి వెలువడిన ఉద్యోగ నోటిఫికేషన్లో ఎంపికైన ఉద్యోగులందరూ పాత పింఛను పథకం పరిధిలోకి వస్తారంటూ కేంద్ర ప్రభుత్వం మెమో 5ను విడుదల చేసిందని, అయితే దేశంలోని 15రాష్ట్రాలు దీన్ని అమలు చేయగా మన రాష్ట్రంలో మాత్రం అమలు చేయలేదన్నారు. దీని కారణంగా ఆ ఉద్యోగులందరూ సిపిఎస్ పరిధిలోకి వచ్చారన్నారు.వారిని పాతపింఛను పథకం పరిధిలోకి తీసుకురావడంతోపాటు, ఇప్పటివరకు ఉన్న సిపిఎస్ ఉద్యో గులందరికీ పాత పింఛను పథకం అమలయ్యేలా చర్యలు తీసుకోవా లని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా ఫోరం కన్వీనర్లు కావేటి ఉదయ్ భాస్కర్, వీర ప్రతాప్, కురుకూటి సుధాకర్, నియోజకవర్గ బాధ్యులు వాసవి, చాంద్ బాష, రామిరెడ్డి, రిజ్వాన్, శ్రీనివాసులు రెడ్డి, పుల్లయ్య, జోజప్ప, సంజీవరాయుడు, రమణయ్య, కృష్ణయ్య, పాల్గొన్నారు.

# స్వాతి నక్షత్ర ప్రత్యేక పూజలు



సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఆదివారం స్వాతి నక్షత్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి గంగిరెడ్డి, ఓబులరెడ్డి వారి ధర్మపత్ని ఇందిరా బసిరెడ్డి ఆదివారం ఉదయం"7"గంటల నుండి స్వామివార్లకు పంచామృత అభిషేక కార్యక్ర మాలు వేద పండితులు అవధాన సుబ్రమ ణ్యం శర్మ చేత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి అభిషేకమును మహా మంగళ హారతిని తిలకించి స్వామి వారి ఆశీస్సులు పొంది ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన స్వామివారి తీర్థ ప్రసాదములు అందజేశారు.

**ముఖ్య గమనిక**

శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్ల కు 11/05/2025 అదే రోజు స్వాతి నక్ష త్రము మరియు జయంతి స్వామి వార్లకు కార్యక్రమాన్ని నిర్వహించెదుర దేవాలయము నకు సంబంధించి తూర్పు భాగము ఉత్తరభాగమయందు గోడలు సరి చేయటకు మరియు గుడి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించుటకు భక్తుల నుండి చందా రూపంలో ఎవరికి తోచిన అంత సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# భూమి రెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపిన టిడిపి ప్రముఖులు



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ అమెరికాలో ప్రతిష్టాత్మకమైన యూని వర్సిటీలో మాస్టర్ ఇన్ లా పూర్తి చేసి పట్టా అందుకున్న భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డికి టిడిపి నాయకులు, బొజ్జం మైసూరా రెడ్డి, గంగిరెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు, బాబు, మహేశ్వర్‌రెడ్డి అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిపూర్ణమైన విద్య ఉన్నతమైన జ్ఞానాన్ని, తేజస్సు వినయాన్ని అందించి జీవితాన్ని కాంతిమయం చేస్తుందన్నారు. భూమి రెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి ఇలాంటి పట్టాలు మరెన్నో పుచ్చు కోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మునిసిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ పాలగిరి కిరణ్ కుమార్ రెడ్డి సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక మునిసిపల్ పార్క్ ఆవరణంలో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, వైయస్ఆర్సీపీ నాయకులు మార్తల గురివిరెడ్డి, వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బిఈడి కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బిఈడి కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ప్రొద్దు టూరు పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న బీఈడీ కాలేజీలు విరుద్ధం గా నడుస్తున్నాయన్నారు. కాలేజీలో స్టాఫ్ ఉండరని, కనీసం ల్యాబ్ లు కూడా ఉండవని అన్నారు. ఏ కలేజీలో విద్యార్థులు ఉండరని అన్నారు. బయటి రాష్ట్రాల నుండి అడ్మిషన్లు నిర్వహించుకుంటూ వేల రూపా యలు ఫీజుల రూపంలో వసూలు చేస్తున్నారు అన్నారు. చాలా కాలేజీలు కనీసం కాలేజీతలుపులు తీసిన దాఖలాలు కూడా లేవు అన్నారు. ఇప్పటికే యాజమాన్యాలు ఎడ్ సెట్ నోటిఫికేషన్ వచ్చిన వెంటనే పరీక్ష నిర్వహణ పూర్తి కాకముందే ఇప్పటినుండే అక్రమంగా అడ్మిషన్లు బయటి రాష్ట్రాల నుండి చేర్చుకుంటున్నారు అన్నారు. కావున యూనివర్సిటీ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటు వంటి బిఈడి కాలేజీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నామన్నారు.

# కార్పొరేట్ లాభాలకోసమే 4 లేబర్ కోడ్లు

## మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేద్దాం

## కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు

## ఏఐటీయూసీ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎల్ నాగసుబ్బారెడ్డి బి మనోహర్

## కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కేంద్ర కార్మిక సంఘాల డిమాండ్




కడప సిటీ మేజర్ న్యూస్ కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లు రద్దుచేయాలని, కనీస వేతనం 26 వేలు చెల్లించాలని కోరుతూ మే 20 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఏఐటీయూసీ సీఐటుయు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ యందు ఉగ్రవాదుల దాడుల్లో అశువులు బాసిన స్మృతికి నివాళులు అర్పించి జిల్లా సదస్సును ఏఐటీయూసీ, సిఐటియు జిల్లా అధ్యక్షులు జీ వేణుగోపాల్ కే శ్రీనివాసులురెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐటీ యూసీ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎల్ నాగసుబ్బారెడ్డి, బీ మనోహర్ మాట్లాడుతూ బ్రిటిష్ వాడితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మోదీ మతోన్మాద ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోట్లు తెచ్చిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్ల వల్ల కార్పొరేట్ల లాభాలు పెరిగి, కార్మికులు ఏ హక్కులు లేని బానిసలుగా మారిపోతారని ఆవే దన వ్యక్తం చేశారు. స్వతంత్రానికి ముందుగాని, తర్వాత గాని వచ్చిన కార్మిక చట్టాలు ఏవి కూడా ఒకరి దయతో వచ్చినవి కాదని, వేలాదిమంది కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న హక్కులని గుర్తు చేశారు. 3 నల్ల చట్టలతో రైతులను, 4 లేబర్ కోడ్లలో కార్మికులను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు కరోనా సంక్షోభాన్ని, ఉగ్రవాద సంక్షోభ పరిస్థితులను మోదీ మతోన్మాద ఎజెండాను అమలుపరిచేందుకు, కార్పొరేట్ శక్తులను సంతృప్తి పరిచేందుకు వాడుకుంటుందని విమర్శించారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు సమ్మె ద్వారా కట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టల్, బిఎస్ఎన్ఎల్ పాల్గొంటున్నారని, ప్రభుత్వ పథకాలలో పనిచేసే ఉద్యోగులు, అసంఘటిత కార్మికులు అందరూ కూడా సమ్మెను బలపర చడం ద్వారా మోదీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కేసీ.బాదుల్లా రైతు సంఘాల జిల్లా కార్యదర్శి లు ఎం వి సుబ్బారెడ్డి దస్తగిరి రెడ్డి బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బాబ్జి ఎల్ఐసి యూనియన్ నాయకులు రఘునాథరెడ్డి సిఐటియు జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి ఏఐటీయూసీ నగర కార్యదర్శి మద్దిలేటి సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు చంద్రారెడ్డి వెంకటసుబ్బయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు లింగన్న మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సులోచనమ్మ నాయకురాలు మేరీ పార్వతి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు తారక రామారావు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలలో దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి ఎస్సై తిమోతి



కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు మండల ఎస్సై తిమోతి స్థానిక పోలీస్ స్టేషన్లోమండల పరిధిలోని గ్రామస్తులతో పోలీస్ స్టేషన్ నందు సభ నిర్వహించి, గ్రామాలలో జరిగే నేరాలు వాటిని నివారించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, దొంగతనాలు, వాటిని నివారించటానికి నేరస్తులను గుర్తించటానికి కెమెరాల ఏర్పాట్ల గురించి, ఆన్లైన్ మోసాలు, ఆన్లైన్ లోన్ యాప్స్, సైబర్ క్రైమ్స్ గురించి, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు వాటి శిక్షలు మరియు ట్రాఫిక్ రూల్స్ వాటిని అతిక్రమించిన జరిగే అనర్థాలు మరియు కట్టవలసిన జరిమాల గురించి క్షుణ్ణంగా వివరించండి జరిగినది. కార్యక్రమంలో కానిస్టేబులు నాయుడు సెట్టెం శ్రీనివాసులు ప్రజలు పాల్గొన్నారు

# నరసింహ త్రయోదశి సందర్భంగా విశేష పూజలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: నరసింహ త్రయోదశి సంద ర్భంగా ఆదివారం పట్టణంలోని వైఎంఆర్ కాలనీ లో వున్న సత్యనారా యణ స్వామి వారి ఆలయంలోని సుదర్శన నరసింహ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూల విరాట్టుకు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, విశేష పుష్పాలం కరణ, పూజలు నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఆచారాలు ఉండేది మంచి పనులు చేయడానికే అంటున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: గవర్నమెంట్ హాస్పిటల్ నందు కోలా రామసుబ్బమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణ లు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుభహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, సభ్యులు అహమద్ హుస్సేన్, ట్రెజరర్ భార్గవ్ సాయి, నరసింహ, భార్గవ్ పాల్గొన్నారు.

# మాజీ ఆర్మీ జవాన్‌కు నివాళు లర్పించిన విశ్వనాథరెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణం మూల వీధికి చెందిన (మాజీ డీలర్ కీ"శే మధు సహోదరుడు) మాజీ ఆర్మీ జవాన్ తుక్కు గాండ్ల రమేష్ ఆదివారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్పి అదనపు సమన్వయ కర్త విశ్వనాథ్ రెడ్డి తుక్కగాండ్ల రమేష్ మృతదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ రాళ్లపల్లి రవికుమార్, బాల, రామగాంధీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రవి కిషోర్ నాయుడు జేష్ట పుత్రుని వివాహ వేడుకలు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మిట్ట మల్లేశ్వర ఓరియంటల్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుని కుమారుడు పవన్ సాయి కిషోర్ నాయుడు లయ మాదిరి వివాహము పులివెందుల పట్టణంలోని శిల్పారామం రోడ్డు వద్ద గల సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించగా రవి కిషోర్ నాయుడు మిత్ర బృందం కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ వివాహానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు టి.కల్పలత రెడ్డి, రామ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పి.సుబ్బారెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాకీర్ హుస్సేన్, సిద్దయ్య, హల్ గంగాధర్ రెడ్డి, వెంకట్ నాథ్ రెడ్డి, మిలిటరీ ప్రసాద్, ఉత్తం డాన్స్ కొరియోగ్రఫీ, మహబూబ్ పీరా, శివ, ఆయిల్ మిల్ శ్రీరామ్, రామ్మోహన్, చలపతి, రాధాకృష్ణ, మెహబూబ్, వీర, తదితరులు పాల్గొన్నారు.

## ఆకుల,చెరుకుముడి వారి వివాహ వేడుకల్లో వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి దంపతులు



**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలంలోని స్థానిక బచయ్యగారి పల్లికి చెందిన వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్ ఆకుల రాజశేఖర్, పుష్పలత దంపతుల కుమార్తె అపూర్వ,అదే గ్రామానికి చెందిన చెరుకుముడి లక్ష్మినారాయణ,రమాదేవి దంపతులు చిన్న కుమారుడు రాంబాబు తో ఆదివారం ఉదయం పులివెందుల రింగ్ రోడ్డు లోని బసిరెడ్డిపల్లి తోట లో ఉన్నటువంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం నందు పెద్దలు పురోహితుల కిరణ్ కుమార్ శర్మ సమక్షంలో వివాహం ఘనంగా జరిగింది.ఈ వివా హానికి వేముల ఎంపీపీ చల్లా గంగా దేవి,వెంకట నారాయణ దంపతులు ఆదివా రం ఉదయం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.నిండు నూరేళ్ళు పిల్ల పాపలతో సుఖ సంతోషాలతో జీవించాలని వారు ఆశీర్వదించారు.వీరితో పాటు నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్ద పోతుల హనుమంతు రాయుడు,గౌరవ అధ్యక్షులు పెద్ద పోతుల ఆంజనేయులు, కడప జిల్లా అధ్యక్షులు గంగినాయుడు, గాండ్లపెంట మాజీ ఎంపీపీ తాతం జగన్ మోహన్, సారే సుబ్రమణ్యం, చల్లా శ్రీనివాసులు, ఆకుల రామాంజనేయులు, రమేష్, వెంకటస్వామి, చల్లా సుదర్శన్ బాబు, శివ రామ కృష్ణయ్య, జరుగు వెంకట రమణ, రాజు, ప్రసాద్, జనార్ధన్, ఆంధ్ర ప్రదేశ్ పట్రా ప్రగతి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్, ఓబులేష్, ఆకుల రాఘవ, రాకేష్, మణికంత, బాబు, నడిపెన్న, శివ శంకర్, కొడాలి నాని, పోరెడ్డి సుబ్బారెడ్డి, రాజా, నాగేష్, రవి నాయకులు పలువురు పెద్దలు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# DSC/TET తెలుగు సాహిత్యం అలంకారాలు

## అలంకారములు Part 1

1. వృత్త్యనుప్రాసము
2. ఛేకానుప్రాసము
3. లాటానుప్రాసము
4. అంత్యానుప్రాసము
5. యమకము
6. ముక్తపదగ్రస్తము

### అలంకారాలు:

- చెప్పదల్చుకున్న అంశాన్ని అందంగా మలుచునది అలంకారం.
- పద్యంలో గానీ, గద్యంలో గానీ చెప్పదలచుకున్న విషయాన్ని మనసుకు హత్తుకునేలా చెప్పడానికి అలంకారాలు దోహదపడతాయి.
- అలంకారము అనగా అందాన్ని చేకూర్చునది.
- ఒక స్త్రీకి ఆభరణాలు ఎంతటి అందాన్ని చేకూర్చుతాయో అలంకారాలు కావ్యానికి అంత అందాన్ని చేకూర్చుతాయి.
- అందుకే కావ్యాలను కాంతాసమ్మితాలు అన్నారు.
- "అలం" అనే శబ్దానికి 'కృ' అనే ధాతువు చేరగా అలంకారమనే రూపం సిద్ధించింది.
- "కావ్య శోభాకరాన్ ధర్మానలంకారన్ ప్రచక్షసే" అనగా కావ్యానికి శోభను కలిగించే ధర్మాన్నే అలంకారం అంటారు.
- అలంకారాలు ప్రధానంగా రెండు రకాలు. అవి:
  1) శబ్దాలంకారాలు 2) అర్థాలంకారాలు
- శబ్దాలంకారాలు: శబ్ద చమత్కారంతో పాఠకునికి ఆనందాన్ని కలిగించేవి శబ్దాలంకారాలు.
- శబ్ద చమత్కారంతో కావ్యశోభను కలిగించేవి శబ్దాలంకారాలు. అక్షరాల కూర్పులో నైపుణ్యం వల్ల ఈ అలంకారాలు సిద్ధిస్తాయి.
- శబ్దాలంకారాలను మళ్ళీ ప్రధానంగా 3 రకాలుగా వర్గీకరించవచ్చు. అవి:
  1) అనుప్రాసము 2) యమకము
  3) ముక్తపదగ్రస్తము
- అనుప్రాసము: ఒకటి గానీ అంతకంటే ఎక్కువ వర్ణాలు పలుమార్లు ఆవృతమవుతూ ఉంటే దాన్ని అనుప్రాసము అంటారు.
- అనుప్రాసములో వృత్త్యానుప్రాసమని, ఛేకానుప్రాసమని, లాటానుప్రాసమని, అంత్యానుప్రాసమని భేదాలున్నాయి.
- వృత్త్యానుప్రాసాలంకారాము: (వృత్తి అనగా అర్థం ఆవృత్తి. ఆవృత్తి అనగా మళ్ళీమళ్ళీ రావడం)
- లక్షణము: ఒకటి గానీ అంతకంటే ఎక్కువ వర్ణాలు గానీ అనేకమార్లు పునరుక్తం కావడాన్ని వృత్త్యానుప్రాసము అంటారు.
- లక్ష్యములు: 1) నాయనా! నేను నిన్నేమన్నా అన్నానా? నీవు నన్నేమన్నా అన్నావా?

2) వీరు పొమ్మనువారు కారు. పొగబెట్టువారు.

- అంత్యానుప్రాసాలంకారం:
- లక్షణము: పాదాంతంలో లేదా పంక్తి చివర్లో ఒకే ఉచ్చారణతో ముగిసే పదాలు లేదా అక్షరాలు ఉంటే దాన్ని అంత్యానుప్రాసాలంకారం అంటారు.
- లక్ష్యములు:
  1) వేదశాఖలు వెలిసె నిచ్చట ఆదికావ్యంబలరె నిచ్చట
  2) "భాగవతమున భక్తి, భారతమున యుక్తి, రామకథయే రక్తి ఓ కూనలమ్మ"
  3) రాళ్ళను మలచి ఆయుధాలుగా చెక్కుకున్నాం, జంతువులను చంపి ఆకలి తీర్చుకున్నాం
  4) మాటలు నేర్చుకున్నాం, లిపులు కూర్చుకున్నాం, దేవుళ్ళను సృష్టించుకున్నాం
- ఛేకానుప్రాసాలంకారం:

లక్షణము: పద్యపాదము లేదా వాక్యంలో అర్థభేదం కలిగిన హల్లుల జంటను వెంటవెంటనే ప్రయోగించినట్లయితే దాన్ని 'ఛేకానుప్రాసాలంకారం' అంటారు.

లక్ష్యములు: 1) విచారింపని పని చేయరాదు.

సమన్వయము: పై వాక్యంలో పని-పని అనే పదం (హల్లుల జంట) అర్థభేదంతో వెంటవెంటనే ప్రయోగింపబడింది. కనుక ఇది ఛేకానుప్రాసాలంకారం.

**లాటానుప్రాసాలంకారం:**

- లక్షణము: పద్య పాదం లేదా వాక్యంలో ఏదైనా ఒక పదాన్ని అర్థభేదం లేకుండా తాత్పర్య భేదంతో వెంటవెంటనే ప్రయోగిస్తే దాన్ని లాటానుప్రాసాలంకారం అంటారు.

లక్ష్యము: కమలాక్షునర్చించు కరములు కరములు

సమన్వయము: పై వాక్యంలో కరములు అనే పదం అర్థభేదంతో కాకుండా తాత్పర్య భేదంతో ప్రయోగింపబడింది.

- భగవంతుణ్ణి పూజించే చేతులు ధన్యమైన చేతులు అనే భావంలో 'కరములు-కరములు' వాడబడినవి.
- శ్రీనాథు వర్ణించు జిహ్వజిహ్వ (లాటానుప్రాసాలంకారం)
- శేషశాయికి మ్రొక్కు శిరము శిరము (లాటానుప్రాసాలంకారం)
- మధుర ఫలంబులిచ్చు వృక్షము వృక్షము (లాటానుప్రాసాలంకారం)
- నీటిలో పడిన తేలు తేలుతుందా (ఛేకానుప్రాసాలంకారం)
- కందర్పదర్పములకు సుందర దరహాసములు (ఛేకానుప్రాసాలంకారం)
- యమకాలంకారం:
- లక్షణము: అర్థభేదంతో కూడిన పదములు లేదా హల్లుల జంట మరల మరల పునరావృతమైతే అది యమకాలంకారం.
- లక్ష్యము: ఆమని ఏమని అన్నది?
- సమన్వయము: పై అలంకారంలో హల్లుల జంట (ఆమనిలో మని, ఏమనిలో మని) అర్థ భేదంతో ప్రయోగింపబడ్డాయి.
- ముక్తపదగ్రస్తం:
- లక్షణము: వాక్యాంతమునందు గానీ, పాదాంతమందు గానీ విడిచిన పదములను అవ్యవధానంగా తదుపరి పాదముల్లో లేదా వాక్యాల్లో మొదట గ్రహించినచో దాన్ని ముక్తపదగ్రస్తము అంటారు.

లక్ష్యము: సుదతీ! నూతన మదనా/మదనాగ తురంగ పూర్ణమయసదనా/సదనా మయగజరదనా/ రదనా గేంద్ర నీభకీర్తి రస నరసింహా!

**అర్థాలంకారాలు:** భావ సౌందర్యంతో పాఠకునికి ఆనందాన్ని కలిగించేవి అర్థాలంకారాలు.

- **ఉపమాలంకారం:**

లక్షణము: ఉపమేయ ఉపమానములకు మనోహరమైన సాదృశ్యమును(పోలిక) చెప్పినచో అది ఉపమలంకారము.

లక్ష్యములు:

1) జ్ఞానం దీపంవలే జీవితానికి వెలుగునిస్తుంది. (జ్ఞానం - ఉపమేయం, దీపం-ఉపమానం)
2) చినుకులు ముత్యాల్లా రాలుతున్నాయి. (చినుకులు - ఉపమేయం ముత్యాలు - ఉపమానం)
3) నీ మాటలు అమృతం వలె సంతోషాన్ని ఇస్తున్నాయి. (నీ మాటలు - ఉపమేయం- అమృతం - ఉపమానం)
4) ఆమె ఆలోచనలు ఎదలో ముల్లువలె కదలాడాయి. (ఆమె ఆలోచనలు - ఉపమేయం, ఎదలో ముల్లు - ఉపమానం)
5) ఒక దీపం నుండి మరొక దీపం పుట్టి వెలుగొందినట్లు తండ్రి రూపం పుత్రునిలో ఉంటుంది.



సుమన్ శేపాన, (ఎం.ఏ. బి.ఎడ్),
విషయ నిపుణులు
శ్రీకాకుళం జిల్లా.

సూర్య
KADAPA కడప జిల్లా
12- 05 - 2025 సోమవారం

# భక్తిశ్రద్ధలతో మంచాలమ్మ తల్లికి పూజలు

## ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి ప్రత్యేక పూజలు



కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం మండలంలోని చదిపిరాళ్ల, గొల్లపల్లె గ్రామాల మధ్యన వెలసి ఉన్న మహిమగల మంచాలమ్మ తల్లికి భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు గొల్లపల్లి చది పి రాళ్ల గ్రామాలే కాకుండా మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు రెండు రోజులుగా జరుగుతున్న తిరునాల మహోత్స వం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆదివారం ఆలయ చైర్మన్ కొణతాల చంద్రశేఖర్రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచి పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాల సమర్పించారు ఆలయ చైర్మన్ ఆహ్వానం మేరకు మధ్యాహ్నం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ చైర్మెన్ పూలమాల, కాలువాతో ఎమ్మెల్యేను సన్మానించారు. ఆయన వెంట మండల కన్వీనర్ రాఘవరెడ్డి, నాయకులు వాసుదేవరెడ్డి, ఖాదర్ భాష, మల్లేశ్వర్రెడ్డి, రమణారెడ్డి, శంకర్రె రెడ్డి, భీమారెడ్డి, రెడ్డికరీం, అనంతరెడ్డి, మధుసూధన్ రెడ్డి పాల్గొన్నారు.

# న్యూ క్యాటగిరి బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక పొట్టిపాడు రోడ్డు లో5 మస్తానమ్మ కుంట ఏ/సి గోడాన్ దగ్గర పొట్టు లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో వృషభరాజము సంస్మరణ సందర్భంగా ఆదివారం న్యూ కేటగిరి బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, బచ్చల ప్రతాప్, అరకట వేముల కృష్ణారెడ్డి, యుజిఎల్ శ్రీనివాసుల రెడ్డి, ఓబుల్రెడ్డి, మిద్దె అజీమ్, సుధాకర్ యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

# రామాపురంలో ఘనంగా నరసింహస్వామి జయంతి ఉత్సవాలు

## పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ





కమలాపురం మేజర్ న్యూస్: కమలాపురం మండలం రామాపురం పుణ్యక్షేత్రం లో శ్రీ మహాలక్ష్మి సమేత మోక్షనారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రమణ్య స్వామి శ్రీ సంజీవిని ములిక సహిత వీరాంజనేయ స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు రెండో రోజు ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆదివారం లక్ష్మి నరసింహ స్వామి జయంతి సందర్భంగా లక్ష్మి నరసింహ స్వామి ప్రత్యేకంగా అలంకరించి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు14.వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా రెండవ రోజు పురస్కరించుకుని అరుణ పారాయణ దీక్ష హోమాలు మండప పూజలు విశేషంగా జరిగినది సాయంత్రం లక్ష్మీ నరసింహ స్వామి జయంతిని పురస్కరించుకొని లక్ష్మీ నరసింహ మూల మంత్రం వనం ద చతుర్వేద స్వస్తి జరుగుతున్నది సాయంత్రం గ్రామోత్సవం అశ్వ వాహనం జరుగుతున్నది బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేసారు.. ప్రతి రోజు అన్నదాన సేవ కార్యక్రమం జరుగుతుంది చుట్టుపక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# త్యాగరాజ ఆలయ విగ్రహాలు గ్రామోత్సవం



వేంపల్లె, మేజర్ న్యూస్: స్థానిక గాండ్ల వీధిలో (ఆర్టీసీ బస్టాండ్ పక్కన) వెలసిన త్యాగరాజ నూతన ఆలయ విగ్రహాలు ఆలయ కమిటీ సభ్యులు గ్రామోత్సవం నిర్వహించారు. ఆదివారం ఉదయం గ్రామ పురవీధుల గుండా విగ్రహాలను మేళతాళాలంతో ఊరేగించారు. అర్చకులు ప్రాతక్కాల పూజలు, విగ్రహ శుద్ధి, దీక్ష హోమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. నేడు సోమవారము విగ్రహ ప్రాణ ప్రతిష్ట, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం, గో దర్శనం, జ్వాలా దర్శనం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. నాయి బ్రాహ్మణులు పెద్ద ఎత్తున పాల్గొని త్యాగరాజ స్వామి ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. నేడు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే సాయంత్రం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు స్థానిక ఉర్దూ షాది ఖానా కళ్యాణ మండపంలో గొప్ప నాదస్వర కచేరి ఉంటుందని తెలిపారు.

# మావుళ్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి



చక్రాయపేట మేజర్ న్యూస్: చిలేకాంపల్లిలో వెలసిన మావుళ్ళమ్మ అమ్మ వారిని ఆదివారం ఉదయం మాజీ ఎమ్మెల్సీ , పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి వేంపల్లి టీడిపి మండల పరిశీలకుడు అంజుగట్టు రఘునాథ్ రెడ్డి , చక్రాయపేట మండల టీడిపి ఇంచార్జ్ తాళ్లపల్లె మహేశ్వర్ రెడ్డి అమ్మవారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు. చిలే కాంపల్లి టీడిపి నాయకులు బాలే రామంజుల్ రెడ్డి ఇచ్చిన ఆత్మీయ విందులో పాల్గొనడానికి వచ్చిన ఆయన ముందుగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహించారు . స్థానిక నాయకులు ఆయనకు సన్మానం చేశారు.మండలం లో పలు గ్రామాల నుండి ఆయనను కలవడానికి వచ్చిన కార్యకర్తలతో ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రతి కార్యకర్త కు ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.

# వెల్లాల గ్రామోత్సవంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి

రాజుపాళెం,మేజర్ న్యూస్: అతి పురాతన వెల్లాలలోని శ్రీ లక్ష్మీనర సింహ స్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఉదయం నుండే స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపారు సాయంత్రం పల్లకిపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారి పల్లకిని భక్తులు మెసుకుంటూ శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయం వద్దకు చేరుకున్నారు అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు భక్తుల గోవింద నామస్మరణతో గ్రామోత్సవం వైభవంగా సాగింది



బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ ఈవో కె.వి.రమణ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు

# పెద్దమ్మతల్లి దేవర కార్యక్రమంలో భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్: నియోజక వర్గం పరిధిలోని మైలవరం మండలం అయ్యవారిపల్లి గ్రామం లో ఆదివారం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మతల్లి దేవర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో పలు అంశాలపై చర్చించారు. వారు తెలిపిన విషయాలపై తగు సూచనలు ఇచ్చారు.